# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


28.01.2021

# అసంబద్ధ పీఆర్సీని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలి
# ఆమోదయోగ్యమైన పీఆర్సీని ప్రకటించాలి

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల జీవన వ్యయ, ప్రమాణాలను ప్రతిభింబించేలా పీఆర్సీ నివేదిక లేదు. బిస్వాల్ కమిటీ 30 నెలలకుపైగా కాలయాపన చేసి ఇంత నిర్లక్ష్యంగా, అసంబద్ధంగా, అశాస్త్రీయం, కనీస అవగాహన లేకుండా పీఆర్సీని రూపొందించడాన్ని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఈ నివేదికను తిరస్కరించాలి. అన్ని ఉద్యోగ సంఘాలతో చర్చించి వారికి ఆమోదయోగ్యమైన పీఆర్సీని ప్రకటించి, 2018 జూలై 1 నుండి ఈ నూతన వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నది.

ఉమ్మడి రాష్ట్రంలో అమలైన పది పీఆర్సీల కంటే కూడా ఇది హీనంగా ఉన్నది. ప్రక్కనున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత యేడాది నుండి 27శాతం ఐర్ ఇస్తుండగా, మన రాష్ట్రంలో ఐఆర్ ఇవ్వకుండా, పీఆర్సీని కేవలం 7.5శాతంగానే సిఫార్సు చేయడం దారుణం. ఐదేళ్ళకొక్కసారి సవరించే ఈ వేతన సవరణ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు గౌరవప్రదంగా జీవించే విధంగా లేదు. నిత్యం పెరుగుతున్న ధరలకనుగుణంగా హెచ్ఆర్ఏను పెంచడానికి చర్యలు తీసుకోవడానికి బదులు గతంలో ఉన్నదానికంటే కూడా తగ్గించారు. రూరల్ ఏరియా అలవెన్స్ ఇస్తామన్న ముఖ్యమంత్రి యొక్క హామీని ఇందులో ప్రస్థావించలేదు. నిత్యావసర వస్తువుల ధరలు, శాస్త్రీయ అంశాల ఆధారంగా ఈ పీఆర్సీ రిపోర్టు లేకపోవడం ఉద్యోగులు, పెన్షనర్ల మనోభావాలను దెబ్బతీయడమే.

కావున ఈ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి, ఉద్యోగసంఘాలకు ఆమోదయోగ్యమైన పీఆర్సీని వెంటనే ప్రకటించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.